వామ్మో..చలి

- వణికిస్తున్న ఉష్ణోగ్రతలు
- చిన్నపిల్లలు, వృద్ధుల ఇబ్బందులు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన

తానూర్, డిసెంబర్ 19 : మారుతున్న వాతావరణానికి తోడు చలి వణికిస్తున్నది. ఈ చలికి బయటికి వెళ్లాలంటే వామ్మో ..చలి అంటున్నారు. తెల్లవారుజామున జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు.ఉదయం తొమ్మిది గంటల వరకు చలి ప్రభావం ఉంటుంది. ఇక సాయంత్రం ఆరు అయితే చాలు చలి గాలుల ప్రభావం కనిపిస్తున్నది. పది రోజులుగా చలి తీవ్రత పెరిగింది. దీర్ఘకాలిక రోగులకు ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జలుబు,దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ, జ్వరం, అయాసం వంటి కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ, అలర్జీ, నిమోనియా తదితర శ్వాసకోశ వ్యాధులు ఉన్న వారు మరింత ఇబ్బంది పడుతున్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు.

వాతావరణ మార్పులతో సమస్యలు

శీతల వాతావరణంలో అలర్జీ ఎక్కువగా ఉన్న వారు బ్రాంకైటిస్ బారినపడుతున్నారు. దగ్గు, అయాసం, వ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఐదు నుంచి ఆరు రోజుల్లో తగ్గే జబ్బు అలర్జీ ప్రస్తుతం రెండు వారాలు ఉంటుందని పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

పొడిబారుతున్న చర్మం

చల్లటి గాలులకు చర్మం పొడిబారుతున్నది. పెదవులు పగిలి ముఖం కాంతిహీనంగా మారుతున్నది. అరికాళ్లు పగిలి ఇబ్బంది పడుతున్నారు. శరీరంలో తేమ శాతం తగ్గిపోవడంతో ఈ పరిస్థితి ఉంటుంది.

నిర్లక్ష్యం వహిస్తే..

ఆస్తమా, నిమోనియా సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టకాలమని వైద్యులు పేర్కొంటున్నారు. చల్లటి ఆహారం తీసుకున్నా ఏసీ గదుల్లో ఉన్నా ఆస్తమా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఇన్‌ఫెక్షన్ అయ్యే ప్రమాదముంది. వైద్యం ఆలస్యమైతే క్రమేణా ఊపిరితిత్తుల్లోని పొరలు ఉబ్బిపోయి శ్వాస కష్టంగా మారుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

– పొగమంచు బారిన పడకుండా ఉండడానికి ఉదయం మాస్కులు ధరించాలి

– మధుమేహం, గుండెజబ్బు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. శరీరం పొడిబారకుండా తడిగా ఉండేలా చూసుకోవాలి.

– దగ్గు, జలుబు, జ్వరం ఉంటే ఇంటి వద్దే విశ్రాంతి తీసుకోవాలి. వైద్యుల సలహా మేరకు వైరస్‌ను నియంత్రించే వ్యాక్సిన్‌ను తీసుకోవాలి.

– వాహనాలు నడిపే వారు చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవాలి. పొగతాగేవారికి దూరంగా ఉండాలి

– ఏసీ గదుల్లో చల్లటి గాలితగలకుండా చూసుకోవాలి. జ్వరం దగ్గు, జలుబు వంటి సమస్యలుంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి.

– గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. బాగా వేడిగా ఉన్న నీరు వాడవద్దు

తానూర్‌లో చలిమంటలు కాగుతున్న యువకులు

ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు
- మందపల్లిలో కేజీబీవీ భవనం ప్రారంభం

పెంబి, డిసెంబర్ 19 : ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని అధిరోహించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు అన్నారు. మంగళవారం మంద పల్లి గ్రామంలో 3.82 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ విద్యాలయ భవవనాన్ని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో కలిసి ప్రారంబించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని సూచించారు. అటవీ శాఖ అధికారులు అభివృద్ధి పనులు అడ్డుకోకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఏవో రవీందర్ రెడ్డి, డీఈ గంగా ధర్, డీటీడీవో అంబాజీ, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, ఎంపీడీవో సుధాకర్, ఎంపీపీ భూక్యా కవిత, జడ్పీటీసీ జాను బాయి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్ సుధాకర్, నాయకులు సల్లా స్వప్నిల్ రెడ్డి, పుప్పాల శంకర్, ప్రశాంత్ రెడ్డి, తులాల శంకర్, భూమేశ్, ఆశోక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు

సాయం అందజేత

దస్తురాబాద్, డిసెంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన సిందం నాగ చైతన్య అనే బాలుడు కొద్ది రోజుల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా మంగళ వారం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు దవాఖానకు వెళ్లి పరామర్శించి రూ. 18000 వేలు ఆర్థిక సాయం అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు వర్ధెళ్లి మహేశ్, జంగిటి రాము పాల్గొన్నారు.

గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలి

భైంసా, డిసెంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలకు గుర్తింపును ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంక్షేమ సంఘం భైంసా డివిజన్ అధ్యక్షుడు ఆశమోల్ల మోహన్ మంగళవారం భైంసా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల సమావేశంలో మాట్లాడారు. డివిజన్ కార్యదర్శి డా. అమ్ముల సాగర్, భైంసా మండల కార్యదర్శి కదం అర్జున్ పటేల్, ప్రతినిధులు డాక్టర్ పోశెట్టి, మాణిక్ దగడ్ పాల్గొన్నారు.

22న సీనియర్ ఫెలో పోస్ట్ భర్తీకి ఇంటర్వ్యూ

ముథోల్, డిసెంబ 19 : ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానంలో తాత్కాలికంగా పనిచేసేందుకు సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుకు ఈ నెల 22 న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డా. నర్సయ్య పేర్కొన్నారు. ఈ పోస్టుకు ఎంఎస్సీ అగ్రికల్చర్/హర్టికల్చర్ చదివిన వారు అర్హులు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక జత జిరాక్స్ సెట్, థీసిస్‌తో 11 గంటలకు హాజరు కావాలన్నారు.

సమావేశం వాయిదా

లక్ష్మణచాంద, డిసెంబర్ 19 : మంగళవారం నిర్వహించాల్సిన మండల సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. సమావేశానికి సభ్యులు హాజరకాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శేఖర్ తెలిపారు. కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా పడిందని చెప్పారు.

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కడెం, డిసెంబర్ 19 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. నచ్చన్ ఎల్లాపూర్‌లోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వంట గది, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎల్లగడప గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను,నర్సరీని పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. సర్పంచ్ బొడ్డు గంగన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి,ఏపీవో జయదేవ్, టీఏ గణేశ్, ఎఫ్ఏ కమలాకర్, కారోబార్ మహేందర్, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

ముథోల్, డిసెంబర్ 19 : పెండింగ్ కేసులు లేకుండా చూడాలని ఏఎస్పీ కాంతి లాల్ పాటిల్ ఆదేశించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ముథోల్‌లోని సర్కిల్ పోలీసు కార్యాల యాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆవరణలో మొక్కలు నాటి గార్డెన్‌ను పరిశీలించారు. ప్రజలతో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పలు వివరాలను సీఐ వినోద్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు సాయికిరణ్, మోహన్, సర్కిల్ సిబ్బంది ఉన్నారు.

పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న ఏఎస్పీ కాంతిలాల్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బూరుగుపెల్లిలో నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న మండల ప్రత్యేకాధికారి శ్రీకళ

మామడ,డిసెంబర్19 : నిల్వ నీటితో వ్యాధుల ముప్పు ఉంటుందని...ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, మండల ప్రత్యేకాధికారి శ్రీకళ పేర్కొన్నారు. మంగళవారం బూరుగుపెల్లి, తోటిగూడ గ్రామాల్లో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల వద్ద డబ్బాలతో నిల్వ ఉన్న నీటిని పార బోయించారు. అనంతరం నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, శివరత్నం తదితరులు ఉన్నారు.

కాపర్‌వైర్ చోరీ

సోన్, డిసెంబర్ 19 : సోన్ మండల కేంద్రంలోని ఐబీ వద్ద గల వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పగులగొట్టారు. అందులో ఉన్న కాపర్‌వైర్‌ను దొంగిలించినట్లు రైతులు తెలిపారు. దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను గద్దెపై నుంచి కిందికి దించి 25కేజీల కాపర్‌వైర్‌ను దొంగిలించారు. ఉదయం పంట పొలాలకు వెళ్లిన రైతులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తించి సోన్ ఏఈ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. ఆయన వెంటనే ఘటన స్థలానికి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బెంచీల విరాళం

బాసర, డిసెంబర్ 19 : మండలంలోని కిర్గుల్(బీ) ప్రాథమిక పాఠశాలకు దాతలు రూ. 18వేల విలువ చేసే ,ఉంచీలను మంగళశారం విరాళంగా అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు రమాదేవి అక్క గోదాదేవి పిల్లల సౌకర్యార్థం బెంచీలను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగ రావు, ఉపాధ్యాయులు రమాదేవి ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ ఎస్ఎంసీ చైర్మన్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

సోన్, డిసెంబర్ 19 : రబీ సీజన్‌లో వరి నారు మడి తయారీ విధానాన్ని సోన్ క్లస్టర్ ఏఈవో అంబాజీ రైతులకు అవగాహన కల్పించారు. సోన్ మండలంలో పంట పొలాల వద్దకు వెళ్లిన ఏఈవో రెండు గుంటల నారుమడికి నత్రజని, పోటాష్ ఎరువులతో పాటు రెండు క్వింటాళ్ల సేంద్రీయ ఎరువులను వేసుకొని కలియదున్నాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మొక్కలను సిద్ధం చేయాలి

దస్తురాబాద్, డిసెంబర్ 19 : రానున్న 10 విడుత హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీవో అనిల్ కుమార్ పేర్కొన్నారు. దస్తురాబాద్ గ్రామ పంచా యతీని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీని, సెగ్రిగేషన్ షెడ్డు, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతి పనులను కొనసాగించాలని కోరారు. గ్రామాల్లో చేసిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో పొందుపర్చాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలిస్తున్న ఎంపీవో

పారాయణం చేస్తున్న భక్తులు

దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభం

సారంగాపూర్, నవంబర్ 19 : ప్యారమూర్‌లోని దత్తసాయి మందిరంలో మంగళవారం నుంచి దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభమైనట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. ఈనెల 19 నుంచి 26 వరకు ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విఠలేశ్వరాలయంలో మహా పడిపూజ

పడిపూజకు హాజరైన అయ్యప్ప భక్తులు

కుభీర్, డిసెంబర్ 19 : మండలకేంద్రంలోని శ్రీవిఠలేశ్వరాలయంలో మణికంఠ సన్నిధానం అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సామూహిక మహా పడిపూజ కనుల పండువగా సాగింది. మేఘరాజ్ గురుస్వామి ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి ధర్మన్నతో కాలినడకన శబరిమలకు వెళ్లిన నాగభూషణ్‌ను సత్కరించారు. ఆలయ చైర్మన్ నారాపర్శు రాం, మాజీ ఎంపీపీ బొయిడి విఠల్, ప్రభాకర్, గురుస్వాములు పెంటాజీ, ఎన్నీల అనిల్, గడ్డం సంజీవ్, మేకల నర్సప్ప, వివేకానంద పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 19 : నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించిన ఫైజన్ అహ్మద్‌ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదనపు కలెక్టర్‌ను మత్స్యశాఖ జిల్లా అధికారి ఆర్ఎల్ మధుసూదన్, ఎఫ్‌డీవో సుమలతతో పాటు కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే వివిధ శాఖల ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఘనంగా మహాలక్ష్మీ ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్, డిసెంబర్ 19 : ఖానాపూర్‌లోని శివాజీనగర్ కాలనీలోని మహాలక్ష్మీ ఆలయ రెండో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు పీసుపాటి రేవంత్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

సారంగాపూర్, నవంబర్ 19 : ఆలూర్ గ్రామంలో మంగళవారం ప్రత్యేక అధికారి గంగాధరయ్య వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీ, వరిధాన్యం కొనుగోలు కేంద్రం, పార్కులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరిధాన్యం కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎంపీడీవో సరోజ, ఏపీవో లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగయ్య, ఎఫ్ఏ ముత్యం, దండు సాయికృష్ణ పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

తానూర్, డిసెంబర్ 19 : మండలంలోని ఉమ్రి(కే) గ్రామానికి చెందిన కదం బాలాజీ (47) మంగళవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడట్లు ఏఎస్ఐ నర్సింగ్‌బాను తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీ 7 సంవత్సరాల నుంచి మద్యం తాగుతున్నాడు. సోమవారం రోజు ఎందుకు మద్యం తాగుతున్నావని కుటుంబ సభ్యులు మందలించడంతో ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారు. భార్య సవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

ఆలూర్‌లో ఉపాధి హామీ గ్రామసభ

సారంగాపూర్, నవంబర్ 19 : మండలంలోని ఆలూర్ గ్రామంలో 2024-2025 సంవత్సరంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనుల ఎంపికపై సర్పంచ్ దండు రాధ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి ఎంపీపీ పతాని రాధ హాజరయ్యారు. ఎంపీడీవో సరోజ, ఏపీవో లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యర్శి లింగయ్య, టీఏ రజినీ, నాయకులు దండు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

దస్తురాబాద్, డిసెంబర్ 19 : రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు శుద్ధి చేసిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి సూచించారు. బుట్టాపూర్, మల్లాపూర్ గోండు గూడెం గ్రామాల్లో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఏపీఎం గంగాధర్, ఏపీవో రవి ప్రసాద్, కార్యదర్శులు మల్లేశ్, గోవర్ధన్, రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కాంతం ఉన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

21 నుంచి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 19 : ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్‌మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమణారావు, పెటా సంఘ ప్రధాన కార్యదర్శి కుమ్మరి భోజన్న తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల క్రీడాకారులు పాల్గొంటారని బాలబాలికల విభాగంలో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

22 నుంచి అథ్లెటిక్ పోటీలు..

తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పద్మానాభగౌడ్ తెలిపారు. నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 19వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ధృవీకరణపత్రంతో హాజరుకావాలని కోరారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నిర్మల్‌టౌన్/నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 19 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ గేమ్‌లో విజయ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. టీ రామ్‌చరణ్, టీ సాయిచరణ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు గిరిప్రసాద్, కృష్ణవేణి అభినందించారు.

నిర్మల్ చైన్‌గేట్ : అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థినికి బంగారు పతకం

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 19 : వరంగల్ కిట్స్ కళాశాలలో నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థిని జక్కుల నిఖిత షాట్‌పుట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. నిఖిత కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నది. విద్యార్థినిని కళాశాల డైరెక్టర్ వీ సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి సరోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ అఖిలేశ్‌కుమార్ సింగ్ అభినందించారు

నిర్మల్ చైన్‌గేట్ : బంగారు పతకం సాధించిన నిఖిత

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక..

మామడ, డిసెంబర్19 : గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత విషయ అంశాలపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్కల్ ఉన్నత పాఠశాలకు చెందిన నేతుల మహేశ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం అరవింద్‌కుమార్ తెలిపారు.

మామడ : ప్రశంసాపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల క్షేత్ర సందర్శన

నిర్మల్ టౌన్, డిసెంబర్ 19 : నిర్మల్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు సోఫీనగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా మంగళవారం క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లినట్లు హెచ్ఎం గంగాశంకర్, మోహన్ వేర్వేరుగా తెలిపారు. సోఫీ నగర్ గురుకుల కళాశాల విద్యార్థులు 200 మంది ఆర్టీసీ బస్సుల్లో హైదరాబాద్ లోని సచివాలయం, ఎన్టీఆర్ ట్యాంక్‌బండ్, అంబే ద్కర్ భవన్, రామోజీ ఫిలిం సిటి, గురుకుల విద్యా సంస్థలను సందర్శించారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులు నిజామాబాద్ జిల్లాలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టు, విద్యుత్‌ను ఉత్పత్తి చేసే కేంద్రాన్ని సందర్శించారు. ఉపాధ్యాయులు సౌమ్య, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 19 : ఖానాపూర్‌లోని అయ్యప్ప ఆలయంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జేకేనగర్ కాలనీకి చెందిన కమటం రవి, లావణ్య దంపతుల కూతురు అద్వైత జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈసారి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. ఆలయంలో అయ్యప్ప స్వాములు 320 మంది భజనలు, పాటలు పాడుతూ అయ్యప్ప స్వామిని కొలిచారు. కౌన్సిలర్ రాజురా సత్యం, పిసర రాంచందర్, తిలక్, వెలుపుల అశోక్, తుమ్మనపల్లి లక్ష్మణ్, నరేశ్, కారింగుల గంగాధర్ పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమతో ప్రజలకు ముప్పే

చిత్తనూర్ ఇథనాల్ పరిశ్రమను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడుతున్న దిలావర్‌పూర్ యువకులు

దిలావర్‌పూర్ డిసెంబర్ 19 : ఇథనాల్ పరిశ్రమ చేయడం వల్ల ప్రజలకు ముప్పు ఏర్పడుతుందని యువకులు పేర్కొన్నారు. మంగళవారం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన యువకులు, రైతులు, నాయకులు కలిసి నారాయణపేట జిల్లా చిత్తనూర్ గ్రామ పరిసర ప్రాం తంలో ఏర్పాటు చేసిన ఇథనాల్ పరిశ్రమను వారు పరిశీలించారు. అనంతరం అక్కడి గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ పరిశ్రమ వల్ల తాము తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని వారు సూచించారు.